క్లుప్తంగా

కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి



ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న తుడుందెబ్బ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని కొమురంభీం కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని తుడుందెబ్బ నాయకులు పేర్కొన్నారు. గురువారం విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీలో నిరుపేద ఆదివాసీలు జీవిస్తున్నారని, మానవత దృక్పదంతో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎస్ఈ ఈ విషయాన్ని సీఎండీ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గొడం గణేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, నాయకులు మెస్రం దినేష్ తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న పంద్రం శంకర్

నేరడిగొండ/ఇచ్చోడ: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పంద్రం శంకర్ అన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలతో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేరడిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇచ్చోడలోని బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు చట్టాలపై గురువారం అవగాహన కల్పించారు. విద్యా హక్కు, బాల్య వివాహాలు, మోటార్ వెహికల్, పోక్సో చట్టాలు, లోక్ అదాలత్, నేరల నమోదు, ఎఫ్ఐఆర్ చార్జ్‌షీట్ తదితర వాటి గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ షబాన తరన్నుమ్, లెక్చరర్ బలరాం జాదవ్, న్యాయవాది విజయ్ కుమార్, రాములు, ఏఎస్సై మారుతి, హెచ్‌ఎం కె.ఉత్తమ్, లీగల్ సర్వీసెస్ శ్రావంతి పాల్గొన్నారు.

బేసిక్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పుస్తకం ఆవిష్కరణ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బేసిక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అనే పుస్తకాన్ని ప్రిన్సిపాల్ కె.వీరస్వామి ఆవిష్కరించారు. పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి వీరస్వామి, లెక్చరర్లు కె.జ్యోత్స్న రాణి ప్రచురించిన పుస్తకాన్ని గురువారం విడుదల చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. హెచ్ఓడీలు రాజ్‌కుమార్, మాషయ్య, క్రాంతికుమార్, సుజయ్, రాజన్న, లెక్చరర్లు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నేరడిగొండ: నేరడిగొండ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్ల ఎక్స్‌పో పోస్టర్లను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసంలో గురువారం ఆవిష్కరించారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీనగర్‌లో కేబీఆర్ కన్వర్షన్ హాల్‌లో ఫొటోగ్రాఫర్ల ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు జాదవ్ సంతోశ్, ప్రధాన కర్యదర్శి సురేశ్, కోశాధికారి వినోద్, సంయుక్త కార్యదర్శి కృష్ణ, శేఖర్, ప్రవీణ్, సాయి, అనిల్, సాయిరాం, సందీప్, సాయికిరణ్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, రాథోడ్ సురేందర్, శేఖర్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల తరలింపుపై విచారణ చేపట్టాలి

ఇచ్చోడ: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని ఇచ్చోడలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాల తరలింపుపై విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కళాశాలను ఆదిలాబాద్‌కు ఎందుకు తరలించాల్సి వచ్చిందో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. కళాశాల తరలింపులో తప్పుడు సమాచారం ఇచ్చిన ప్రిన్సిపాల్ కొంత మంది సిబ్బంది పై సమగ్ర విచారణ జరింపించాలని కలెక్టర్‌ను కోరారు. మాదిగ విద్యార్థి సమైఖ్య జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాశ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవి, పట్టణ అధ్యక్షుడు చందు, నాయకులు అనిల్, నగేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తాంసి: మండలంలోని బండల్‌నాగాపూర్‌లో ఐదుగురు లబ్ధిదారులకు డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ లక్ష్మి, ఆర్ఐ మహేందర్, నాయకులు ఉన్నారు.

రుణమాఫీపై సంబరాలు



తలమడుగు: భరంపూర్‌లో ర్యాలీ



బేల: కాప్సి(బి)లో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకుల సంబరాలు



నేరడిగొండ: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



తాంసి: బండల్‌నాగాపూర్ ఎడ్లబండ్ల ర్యాలీలో డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి



మావలలో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

జైనథ్/తలమడుగు/ఆదిలాబాద్‌రూరల్/సిరికొండ/ఇంద్రవెల్లి/బజార్‌హత్నూర్/ఇచ్చోడ/బేల/నేరడిగొండ/గుడిహత్నూర్/బోథ్: రాష్ట్ర ప్రభుత్వం తొలివిడుతలో రైతులకు రూ.లక్ష లోపు రుణమాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా గురువారం సంబురాలు జరుపుకొన్నారు. రైతు వేదికల వద్ద, ఇతర చోట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, రైతులు వీక్షించారు. అనంతరం పలువురు రైతులను సన్మానించారు. జైనథ్ బస్టాండ్ వద్దకాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి నాయకులు, రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అక్కడి వందలాది రైతులతో కలిసి రైతువేదిక వరకు ర్యాలీ నిర్వహించారు. సిరికొండ, ఇచ్చోడలో రేవంత్‌రెడ్డి క్షీరాభిషేకం చేశారు.

హరీశ్‌రావు రాజీనామా చేయాలి

ఉట్నూర్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే మాజీమంత్రి హరీశ్‌రావు రాజీనామా చేస్తానన్న మాటకు కట్టుబడి ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. ఉట్నూర్‌లో గురువారం రైతు రుణమాఫీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పట్టణ కేంద్రంలో ఎడ్ల బండి ర్యాలీ నిర్వహించారు.నియోజక వర్గంలో 24 లక్షల మందికి రైతులకు లాభం చేకూరుతుందన్నారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులకు నియోజకవర్గ రైతుల తరపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. శ్యాంపూర్ రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రజా ప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకురాలు సుగుణ, మండల అధ్యక్షుడు ఖయ్యూం, ఎస్పీరెడ్డి, యూసూఫ్, సలాఒద్దిన్, జవ్వాద్ అన్సారీ, అజీం, సిరాజ్, నిసార్, ఎక్బాల్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని మాలెబోరిగాంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఆదివాసీ కాంగ్రెస్ విభాగం జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనంద్ రావు పాల్గొని మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అంకోలి రైతు వేదికలో జరిగిన వేడుకల్లో అధికారులు తదితరులు పాల్గొన్నారు. మావల రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వర్‌రావు, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు.

- ఇంద్రవెల్లి రైతు వేదిక నుంచి ప్రధాన రహదారిపై ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం పాల్గొన్నారు.



తలమడుగు: భరంపూర్‌లో క్షీరాభిషేకం చేస్తూ..



జైనథ్: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కంది శ్రీనివాసరెడ్డి



సిరికొండలో..



బోథ్: రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆడె గజేందర్



ఇంద్రవెల్లిలో ఎడ్ల బండ్లతో కాంగ్రెస్ నాయకుల ర్యాలీ



ఉట్నూర్‌రూరల్: ఎడ్లబండి ర్యాలీలో ఎమ్మెల్యే



ఇచ్చోడ: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



బజార్‌హత్నూర్‌లో ర్యాలీలో పాల్గొన్న రైతులు

నేడు ఎమ్మెల్యే రాక

ఇచ్చోడ: మండల కేంద్రానికి శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ రానున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జెడ్పీ పాఠశాలలో సైన్స్ కిట్ల పంపిణీలో పాల్గొంటారని వివరించారు.

విఠలేశ్వరుడి శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి: మండలకేంద్రంతోపాటు ముత్నూర్, దనోరా(బి) గ్రామాల్లో ఆషాఢమాసంలో తొలి ఏకదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షలతో ఉన్న భక్తులు గురువారం విఠలేశ్వర పల్లకితో మండలకేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఉపవాస దీక్షలు విరమించారు.

వ్యర్థాలు వేస్తున్న వారిపై చర్యలు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని నిర్మల్ బైపాస్‌లో రోడ్డు పక్కనే చికెన్, మటన్ వ్యర్థాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని డీఎల్‌పీవో ఫణిందర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని నిర్మల్ బైపాస్ వద్ద వ్యర్థాలను గురువారం తొలగింపజేశారు. మండల కేంద్రానికి ముఖ ద్వారంలో వ్యర్థాలు వేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. దూరప్రాంతాల్లో జన సంచారం లేని చోట వ్యాపారులు వ్యర్థాలను వేయాలని సూచించారు. ఎంపీడీవో లక్ష్మణ్, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్, సిబ్బంది ఉన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. గురువారం రాత్రి ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయన వెంట డాక్టర్ మహేందర్, నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలది అనైతిక బంధం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: బీఆర్ఎస్, బీజేపీకి జేబు సంస్థ అని వాటి అనైతిక బంధం మరోసారి బయటపడిందని, ఆ పార్టీల కుట్రలు, కుతంత్రాలు తేటతెల్లమయ్యాయని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ దోస్తీకి ఆదిలాబాద్ నుంచి శ్రీకారం చుట్టనున్నారన్నారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీలు లోక్ సభ ఎన్నికల్లో దొంగచాటుగా కలిశాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో మాట్లాడారన్నారు. అందుకే బీఆర్ఎస్ అవిశ్వాసానికి బీజేపీ మద్దతునిచ్చిందని ఆరోపించారు. రెండు పార్టీల అపవిత్ర పొత్తును ప్రజలు తిరస్కరిస్తారన్నారు. మైనార్టీ నాయకుడిని గద్దె దించిన పార్టీలు మైనార్టీలకు వ్యతిరేకమని మరోసారి రుజువు చేశాయన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్‌లో అవిశ్వాసం నెగ్గినప్పటికి రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎంఐఎంతో కలిసి నడుస్తామన్నారు. అవిశ్వాసం నేపథ్యంలో కాంగ్రెస్‌కు మద్దతిచ్చిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, లోక ప్రవీణ్ రెడ్డి, గుడిపెల్లి నగేష్, సామ రూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నాభావు సాఠేకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు



నార్నూర్: నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్నాభావుసాఠే చౌక్ వద్ద అసోసియేషన్ జిల్లా నాయకులు ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉద్ధవ్, నాయకులు మాధవ్, నాందేవ్, సాంబశివరావు, రాజ్ కుమార్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: అన్నాభావు సాఠే ఆదర్శప్రాయుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అన్నాభావు సాఠే సంఘ అధ్యక్షుడు బాలాజీ, అంకుష్ వాఘ్మారే, మంగ్ సమాజ్‌రాష్ట్ర కోశాధికారి కుషాల్‌రావ్, నాయకులు రమేశ్ జాదవ్, సిద్ధార్థ్, గజానంద్ ఉన్నారు.

నార్నూర్: దేశంలో సాహిత్యకారుల్లో అన్నాభావు సాఠే ఒకరని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, అన్నాభావు సాఠె అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్ మోరే అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో గురువారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ జిల్లా నాయకుడు జ్ఞానోబా పుష్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోఖండే దేవురావ్, తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు దస్తగిరి పాల్గొన్నారు.

'తర్నం బ్రిడ్జి పనుల్లో జాప్యం'



పరిశీలిస్తున్న కంది శ్రీనివాస రెడ్డి

జైనథ్: గత బీఆర్ఎస్, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే తరోడ బ్రిడి పనుల్లో జాప్యం జరుగుతోందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మండలంలోని తరోడ వద్ద కుంగిన పాత బ్రిడ్జిని పరిశీలించారు. మహారాష్ట్ర-తెలంగాణ రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారిపై బ్రిడ్జి కుంగితే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తాత్కాలిక బ్రిడ్జి వరదలకు కొట్టుకుపోవడంతో ప్రజలు చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి వస్తుందన్నారు. సీఐ సాయినాథ్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం



బేల జాతీయ రహదారిపై పీరీల ఊరేగింపు



పొన్నారిలో పీరీల ఊరేగింపులో ఎమ్మెల్యే

తాంసి/జైనథ్/నేరడిగొండ/బేల/సిరికొండ/ఇంద్రవెల్లి/ఇచ్చోడ/జైనథ్/తలమడుగు: జిల్లా వ్యాప్తంగా మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. గ్రామ వీధుల గుండా పీరీలను ఎత్తుకుని మొజేవర్‌లు, ఫకీర్‌లు, పీరీల బంగ్లా కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుతో తిప్పారు. డప్పుచప్పళ్ల మధ్య యువకులు నృత్యం చేస్తూ పీరీల గుండం వద్ద అసైదుల్లా అంటూ గుండం చుట్టూ తిరిగారు. తాంసి, బండల్‌నాగాపూర్, పొన్నారి గ్రామాల్లో సవారి బంగ్లాల వద్ద పీరీల ఊరేగింపులో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. జైనథ్ మండలం నిరాల గ్రామంలోని సవారి బంగ్లా వద్ద జరిగిన మొహర్రం వేడుకల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

'రుణమాఫీ జీవో సవరణ చేయాలి'

ఎదులాపురం: రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా రైతు రుణమాఫీ చేస్తూ జీవోలో సవరణ చేయాలని, పట్టా పాస్‌బుక్ ఉన్న అర్హులైన రైతులందరి రుణాన్ని మాఫీ చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు రవికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. పోడు సాగుదారులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. హక్కుపత్రాల ఆధారంగా రుణమాఫీ, రైతు భరోసా అందించాలన్నారు. మోగా డీఎస్సీతో ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని, ఏజెన్సీ డీఎస్సీ వేసి గిరిజను యువతకు న్యాయం చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, దత్తాత్రి, కిరణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేసి..

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని టీచర్స్ కాలనీలో రోడ్డు దుస్థితిపై ఓ వ్యక్తి సోషల్ మీడియా (వాట్సాప్)లో ఫొటోలను పోస్టు చేశాడు. వీటిని చూసిన పట్టణానికి చెందిన మౌనిష్ రెడ్డి స్పందించి గురువారం తన సొంత ఖర్చుతో రోడ్డుకు మరమ్మతులు చేయించారు. పలువురు ఆయన్ను అభినందించారు.

బోథ్‌లో..

బోథ్: మండలంలోని గురుదేవ్ నగర్, బాబెర(దేవన్నపల్లె) గ్రామాలకు వెళ్లేదారి ఇటీవల కురిసిన వర్షాలకు బురదగా మారింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకాధికారులు, నాయకులు స్పందించకపోవడంతో గ్రామస్తులు తలా కొంత డబ్బులు జమచేసి రోడ్డుపై మొరం పోయించారు.

పరామర్శ

బోథ్: మండల కేంద్రంలోని పూజారి శంకర్ ఇటీవల మృతిచెందడంతో, బాధిత కుటుంబాన్ని ఎంపీ నగేశ్ గురువారం పరామర్శించారు. పొచ్చెరలో ఇటీవల మృతి చెందిన శ్రీకరణ్ కుటుంబాన్ని ఓదార్చారు. మండల కన్వీనర్ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్. మహిపాల్, జుగాదిరావ్ ఉన్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్ కాలుకు ఇటీవల గాయమైంది. గురువారం నిర్మల్‌లోని ఆయన నివాసంలో ఆరోగ్య పరిస్థితిని ఎంపీ నగేశ్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రఫీ అహ్మద్ ఇటీవల మృతిచెందారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీజేపీ నాయకులు చంద్రకాంత్, వామన్ పటేల్, రాజేష్, శంకర్, గణేశ్, రాజేశ్వర్, నరేందర్, మహేందర్ రెడ్డి, రాథోడ్ కమల్ సింగ్, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నేరడిగొండ: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం ఆయన నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తాజామాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నేరడిగొండ వీడీసీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సదానందం, దేవేందర్‌రెడ్డి, రాథోడ్ సురేందర్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థను అరికట్టాలి

నార్నూర్: ఏజెన్సీ ప్రాంతాల్లోని అమాయక గిరిజనులను ఆసరా చేసుకుని మోసం చేస్తున్న బ్యాంకుల్లో దళారీ వ్యవస్థను అరికట్టాలని రైతు సంఘం డైరెక్టర్ పెందూర్ కృష్ణ, రైతు సంఘం అధ్యక్షుడు తుకారం, రాయిసెంటర్ సార్ మేడి నారంజి పటేల్ అన్నారు. మండలంలోని ఖైర్దాట్వా గ్రామంలోని రాయి సెంటర్ భవన్‌లో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ డబ్బులు దళారులకు అవకాశం ఇవ్వకుండా చేయాలన్నారు. బ్యాంకుల్లో దళారులకే అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. బ్యాంకుల్లో ఓచర్లను రాయటానికి ఒక గార్డు నియమించాలన్నారు. యూత్ అధ్యక్షుడు జైవంతరావు, నాయకులు గోవింద రావు, చత్రుశావ్ తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసమే విద్యార్థుల అలంకరణ



మాట్లాడుతున్న క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్

ఆదిలాబాద్‌టౌన్: ఆత్మ విశ్వాసమే విద్యార్థులకు అలంకరణ లాంటిదని పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. చదువు అనేది ఉన్నత పదవుల కోసమే కాదని, వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. పొగాకు, దూమపానం, మద్యం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ టామిజిస్పాల్, సోషల్ వర్కర్ చిరంజీవి పాల్గొన్నారు.